సాక్షి
అనకాపల్లి
గురువారం । 25 । మే । 2023



డీఆర్‌ఎం తనిఖీలు

విశాఖ: డీఆర్‌ఎం అనూప్‌కుమార్ సత్పతి బుధవారం విశాఖ–అరకు రైల్వే సెక్షన్‌లో అభివృద్ధి పనులు పరిశీలించారు.



గాలివాన బీభత్సం

8లో

దేవరాపల్లి, చోడవరం మండలాల్లో బుధవారం ఈదురుగాలులతో వాన కురిసింది. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.



విశేష ఆదరణ

విశాఖ: జీవీఎంసీ నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లకు విశేష ఆదరణ లభిస్తుందని కమిషనర్ సాయికాంత్‌వర్మ తెలిపారు.

న్యూస్‌రీల్

బాక్సింగ్‌లో స్వర్ణ పతకాలు



స్వర్ణపతకాలతో తేజస్విని, మౌనిక

నర్సీపట్నం: రాష్ట్ర స్థాయి బాక్సింగ్ టోర్నమెంట్‌లో నర్సీపట్నానికి చెందిన మహిళా బాక్సింగ్ క్రీడాకారులు రెండు స్వర్ణ పతకాలు సాధించారు. విశాఖ రైల్వే గ్రౌండ్‌లో ఈ నెల 20 నుంచి 23వ తేదీ వరకు ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ వారు నిర్వహించిన బాక్సింగ్ పోటీల్లో సీనియర్ ఉమెన్ బాక్సర్లు యర్రా తేజస్విని (75 కిలోల విభాగం), బొంతు మౌనిక (80 కిలోల విభాగం) సత్తా చాటారు. వీరు ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు, సెక్రెటరీ లక్ష్మణదేవ చేతుల మీదుగా స్వర్ణ పతకాలు అందుకున్నారు. వీరిని శాప్ కోచ్ అబ్బు, నింజాస్ అకాడమీ డైరెక్టర్లు వెలగా నారాయణ, పారుపల్లి శ్రీనివాసరావు, సుతాపల్లి శ్రీకాంత్, సుతాపల్లి శ్రావణ్ అభినందించారు.

ప్రభుత్వ నేత్ర వైద్యశాలలో సాయంత్రం ఓపీ సేవలు



సీతంపేట: రామటాకీస్ రోడ్‌లో గల ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో ఈవెనింగ్ ఔట్ పేషెంట్ (ఓపీ) సేవలు అందిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.విశ్వామిత్ర తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పేషెంట్లను పదే పదే తిప్పకుండా పూర్తి సేవలు అందించేలా అవసరమైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ఆ రోజు ఏ యూనిట్ వైద్యులు ఉంటారో అదే యూనిట్ వైద్యులు సాయంత్రం ఓపీ సేవలు అందిస్తారన్నారు.

ఈఎన్‌సీ భవనం ప్రారంభం



భవనాన్ని ప్రారంభిస్తున్న వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్‌గుప్తా

సింధియా : తూర్పు నావికా దళ అధికారులు, నావికులు, డిఫెన్స్ సివిలియన్ల అవసరాలకు ఉపయోగపడేలా తూర్పు నావికాదళ ప్రధాన కార్యాలయానికి అనుబంధంగా నిర్మించిన భవనాన్ని వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్‌గుప్తా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భవన నిర్మాణంతో దీర్ఘకాలంగా నేవీ సిబ్బంది ఎదురుచూస్తున్న అత్యాధునిక వసతులు అందుబాటులోకి వచ్చాయన్నారు. పర్యావరణానుకూలంగా, సాధ్యమైనంత ఎక్కువగా సౌరశక్తిని వినియోగించుకుని, గాలీవెలుతురు వచ్చేలా, క్రాస్ వెంటిలేషన్ ఉండేలా ఈ భవనాన్ని నిర్మించినట్టు తెలిపారు. భవనానికి కావలిసిన విద్యుత్ అవసరాలను తీర్చేందుకు సౌరశక్తి ప్లాంట్‌తోపాటు, వర్షపు నీటిని సంరక్షించేలా నిర్మాణం జరిగిందన్నారు. భారత్ డిజిటల్ పరివర్తనలో భాగంగా అత్యాధునిక వీడియో కాన్ఫరెన్స్ హాల్, ఆఫీస్ ఆటోమేషన్ వసతుల్ని ఏర్పాటు చేశామన్నారు.

పకడ్బందీగా ఫ్యామిలీ డాక్టర్

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ రమేశ్



సిబ్బందికి సూచనలిస్తున్న డాక్టర్ రమేశ్

మాడుగుల రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ టి.రమేశ్ అన్నారు. కె.జె.పురం సచివాలయంలో గల వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యాధికారి లీలాప్రసాద్, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీ అందిస్తున్న సేవలను పరిశీలించారు. రోగులకు బీపీ, సుగర్, మధుమేహం తదితర సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, వ్యాధులు నిర్ధారణ అయితే క్రమం తప్పకుండా మందులు వాడించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 10,032 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశామని, నేటి వరకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా కోటి 20 లక్షల మందికి చికిత్స అందించామన్నారు.

పాత సామాన్లతో సరికొత్త ప్రయోజనం



- మున్సిపాలిటీల్లో ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లు
- జూన్ 5 వరకు పనికిరాని వస్తువుల సేకరణ
- రెడ్యూస్, రీసైకిల్, రీయూజ్ విధానం అమలు
- యలమంచిలిలో 13, నర్సీపట్నంలో 17 కేంద్రాల ఏర్పాటు

మీ ఇంట్లో పనికిరాని వస్తువులను ఏం చేయాలో తెలీక సతమతమవుతున్నారా.. లేదా వాటిని ఎక్కడపడితే అక్కడ పడేసి మీ ఊరికి మీరే సమస్యగా మారుతున్నారా.. అయితే కాస్త ఆగండి. వాటిని సేకరించేందుకు మున్సిపాలిటీల్లో ఇప్పుడు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మీ పట్టణంలో నెలకొల్పిన సేకరణ కేంద్రాల్లో వాటిని అప్పగించండి. ఇలా చేస్తే మీ బరువు తగ్గడమే కాదు.. పనికిరాని వస్తువులను ఉపయుక్తంగా మార్చేందుకు వీలుంటుంది. ప్రయోజనకరంగా మారుతుంది.



యలమంచిలి పట్టణంలో ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రం వద్ద చెత్త సేకరణ

అనకాపల్లి రూరల్: నగరాలు, పట్టణాల్లో స్వచ్ఛత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 'మేరీ లైఫ్.. మేరీ స్వచ్ఛ షెహర్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఈ నెల 20వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు జిల్లాలోని యలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీలతోపాటు అనకాపల్లి జీవీఎంసీ జోనల్ కార్యాలయం పరిధిలో మేరీ మిషన్ లైఫ్ పేరిట ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనిని విజయవంతం చేయడం కోసం మున్సిపల్ యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. జనం రోడ్లు, చెరువులు, కాల్వల్లో చెత్తా చెదారం, ఇళ్లలో పనికిరాని వస్తువులు, ఇతర వ్యర్థాలను పడేస్తుంటారు. ఇది ఒక రకంగా పర్యావరణానికి హాని చేస్తుంది. చెరువులు కలుషితమవుతుంటాయి. డ్రైనేజీల్లో ముంపు సమస్యలు తలెత్తుతుంటాయి. దీనికి అడ్డుకట్ట వేయడానికి మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ముందుగా ప్రజల్లో అవగాహన కల్పించి, సాధ్యమైనంతవరకు ఇళ్లలో చెత్తను తొలగించుకునేలా చూడడం, ఇతరులకు ఉపయోగపడే వాటిని వారికి చేర్చడం, అవకాశం ఉన్నవాటిని రీసైకిల్ చేయడం దీని ముఖ్యోద్దేశం.

సేకరించే వస్తువులు

స్వయం సహాయక సభ్యులు 15 రోజులపాటు ప్రతి రోజూ ఉదయం 7 నుంచి 10 గంటల వరకు ట్రిపుల్ ఆర్ కేంద్రాల నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారు. పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా వార్డు అధికారులను నియమించారు. ఇళ్లల్లో నిరుపయోగంగా ఉన్న దుస్తులు, చెప్పులు, వాటర్ బాటిళ్లు, పుస్తకాలు, కాగితాలు, పాడైపోయిన పరుపులు, చాపలు, దిండ్లు, కుర్చీలు, పేపర్లు, వంట సామగ్రి, బల్లలు, మంచాలు, పాలిథిన్ వ్యర్థాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ వస్తువులను ఈ కేంద్రాల్లో సేకరిస్తారు. ప్రజలే స్వయంగా కేంద్రాలకు వెళ్లి పనికిరాని వస్తువులను అందించాల్సి ఉంటుంది. కేంద్రాల్లో ప్రత్యేక సిబ్బంది అందుబాటులో ఉండి పాత వస్తువులు సేకరిస్తారు. ప్రజలు ఇచ్చిన వస్తువులకు రశీదు కూడా ఇస్తారు. మున్సిపాలిటీల్లోని వార్డుల్లో వివిధ రకాల వ్యర్థాలు పెద్ద ఎత్తున పేరుకుపోతున్నాయి. వీటి వలన ఇళ్లల్లో, వార్డుల్లో పలురకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీంతో ఆయా ఇళ్లల్లో, వార్డుల్లో స్థల సమస్య నెలకొంటోంది. వ్యర్థాలను తొలగిస్తే ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుంది. మున్సిపాలిటీల్లో ప్రభుత్వం తాజాగా ఆ దిశగా చర్యలు చేపట్టడంపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది. ఇళ్లల్లో పేరుకుపోయిన పాత సామగ్రిని ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలకు తెచ్చి ఇస్తున్నారు. ప్రజల నుంచి సేకరించిన వస్తువుల వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలి. ఎవరు ఇచ్చారో వారి పేరు, ఇంటి నెంబరు, సెల్ ఫోన్ నంబరు, వస్తువుల పేర్లు రాయాలి. ఈ సామగ్రిలో ఏవైనా వస్తువులు ఆయా వార్డుల్లో ఎవరికైనా అవసరమైతే ఉచితంగా అందజేయాలి.

ట్రిపుల్ ఆర్ కేంద్రాలు

రెడ్యూస్ (తగ్గించడం), రీసైకిల్ (మళ్లీ ఉత్పత్తి చేయడం), రీయూజ్ (మళ్లీ ఉపయోగించడం) విధానంతో ట్రిపుల్ ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వార్డులు, కాలనీలు, సచివాలయాల వారీగా వీటిని ఏర్పాటు చేసేందుకు యంత్రాంగం చర్యలు చేపడుతోంది. జిల్లాలో యలమంచిలిలో 13, నర్సీపట్నంలో 17 ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే ఈ రెండు మున్సిపాలిటీల్లోని కొన్ని కేంద్రాల్లో పాత వస్తువుల సేకరణ ప్రారంభమైంది. ఇక జీవీఎంసీ పరిధిలో ఉన్న అనకాపల్లి పట్టణంలో కేంద్రాల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు

ట్రిపుల్ ఆర్ కేంద్రాల ద్వారా అత్యధికంగా వస్తువులు సేకరించిన మున్సిపాలిటీలకు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో అవార్డులను కేంద్ర ప్రభుత్వం అందించనుంది. అదేవిధంగా మున్సిపల్ స్థాయిలో ఏ కేంద్రంలో వస్తువులను ఎక్కువగా సేకరిస్తారో ఆ కేంద్రానికి కూడా అవార్డులు ఇస్తారు. అంతేకాక పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వచ్చే నెల 5న ప్రతి మున్సిపాలిటీలో ఓ చెరువులో వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయనున్నారు.

బాధ్యతగా భావించాలి



ఇళ్లు పరిసరాల్లో వృథాగా, నిరుపయోగంగా ఉన్న వస్తువులను ట్రిపుల్ ఆర్ కేంద్రాల్లో అందించాలి. విలువైన సామగ్రిని చెత్తకుప్పల్లో పారేసే బదులు కేంద్రాల్లో అప్పగించడం మేలు. తద్వారా పట్టణంలో పారిశుధ్య సమస్య తొలగుతుంది. దీనిని పౌరులందరూ బాధ్యతగా భావించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ సహకరిస్తే కార్యక్రమం విజయవంతం అవుతుంది. ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.

–టి.కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్, యలమంచిలి

రూ.3 కోట్లతో నూకాంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం

- పూర్తిగా రాతితో నిర్మించనున్నట్టు మంత్రి అమర్‌నాథ్ వెల్లడి



ఆలయ పునర్నిర్మాణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి అమర్‌నాథ్

అనకాపల్లి టౌన్: భక్తుల కోరిక మేరకు ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి ఆలయంలో రూ.3 కోట్లతో పునర్నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. ఆయన బుధవారం గవరపాలెం నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆలయం పూర్తిగా రాతితో నిర్మాణం జరుగుతుందని చెప్పారు. త్వరలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని, ఏడాదిలో పూర్తిచేస్తామని చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఆదివారం అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, భక్తులకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, వికలాంగుల ప్రత్యేక దర్శనానికి ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ మ్యాప్‌ను మంత్రి అమర్‌నాథ్ పరిశీలించి పలు సూచనలు అందజేశారు. దేవదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ ఎస్.సుజాత మంత్రికి అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ జిల్లా అధికారి రాజారావు, ఆలయ ఈవో బండారు ప్రసాద్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీ రామరాజు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దాడి జయవీర్, ఎంపీపీ గొర్లి సూరిబాబు పాల్గొన్నారు.

విద్యాదీవెనలో 37,348 మందికి లబ్ధి



విద్యాదీవెన నమూనా చెక్కును అందిస్తున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, జిల్లా అధికారులు అజయ్‌బాబు, రాజేశ్వరి


- విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.28.52 కోట్లు జమ
- ఉన్నత లక్ష్యంతో పైకి ఎదగాలి: కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి

తుమ్మపాల: ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి పైకి ఎదగాలని, తమ జీవితాన్ని తీర్చిదిద్దుకొని, సమాజానికి ఉపయోగపడాలని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్న విద్యాదీవెన' నిధుల జమ కార్యక్రమాన్ని ప్రారంభించగా.. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, జిల్లా అధికారులు, లబ్ధిదారులు వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాకూడదనే లక్ష్యంతో సీఎం జగన్ జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన వంటి సంక్షేమ పథకాల ద్వారా క్రమం తప్పకుండా నిధులు విడుదల చేస్తున్నారన్నారు. విద్యా వ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారని చెప్పారు. విద్యాదీవెన పథకంతో జిల్లాలో 37,348 మంది విద్యార్థులకు 28 కోట్ల 52 లక్షల 9 వేల 123 రూపాయల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ లబ్ధి చేకూరుతోందని, ఆ నిధులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారని చెప్పారు. నాడు–నేడు, జగనన్న విద్యాకానుక, అమ్మ ఒడి, విదేశీ విద్యా దీవెన వంటి పథకాలతో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 36,435 మంది బీసీ విద్యార్థులకు రూ.27.86 కోట్లు, 119 మంది ఎస్సీ విద్యార్థులకు రూ.15.55 లక్షలు, 543 మంది ఎస్టీ విద్యార్థులకు రూ.29.92 లక్షలు, 45 మంది క్రిస్టియన్ మైనారిటీలకు రూ.3.94 లక్షలు, 206 ముస్లిం మైనారిటీలకు రూ.16.45 లక్షల లబ్ధి చేకూరుతుందన్నారు.

జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అజయ్ బాబు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజేశ్వరి, ఏటీడబ్ల్యూవో నాగశిరీష, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మూడో ప్రయత్నంతో మెరిసెన్

- సివిల్స్‌లో 315వ ర్యాంక్ సాధించిన ఆశ్రిత



తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర) : మొదటి రెండు ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా ప్రయత్నం ఆపలేదు. ఆత్మవిశ్వాసం సడలలేదు. అదే విశ్వాసంతో, సాధించాలనే పట్టుదలతో మూడో ప్రయత్నం కొనసాగించి, సివిల్స్‌లో 315 ర్యాంకు సాధించింది. ఆమె మరెవరో కాదు. నగరానికి చెందిన నౌపడ ఆశ్రిత. విశాఖపట్నంలో సాధారణ మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన ఆశ్రిత ప్రాథమిక విద్యాభ్యాసం నగరంలోని రైల్వేన్యూకాలనీలో ఉన్న హరగోపాల్ స్కూల్లో జరిగింది. అనంతరం నారాయణ కళాశాలలో ఇంటర్ బైపీసీ చదివింది. తరువాత ఆదిత్య డిగ్రీ కాలేజీ నుండి డిగ్రీ పూర్తి చేసింది. 2019లో ప్రైవేట్ ఉద్యోగంలో చేరింది. అక్కడి నుంచి సివిల్స్ ర్యాంక్ సాధన వరకు తన ప్రయాణాన్ని సాక్షికి ఆశ్రిత తెలిపింది. ఆమె మాటల్లోనే.. ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నపుడే సోషల్ వర్క్ పట్ల ఆసక్తి పెరిగింది. ఎందుకు సివిల్ సర్వెంట్‌గా మారి ఎక్కువమందికి సేవ చేయకూడదు అని అప్పుడే నిర్ణయించుకున్నా. వెంటనే సివిల్స్ కోచింగ్ కోసం ఢిల్లీకి వెళ్లా. కోవిడ్ కారణంగా కోచింగ్ మధ్యలోనే ఆగిపోయింది. తిరిగి ఇంటికి చేరుకున్నా. ఇంటి దగ్గరే చదివి, రెండు సార్లు సివిల్స్ రాశాను. కానీ ప్రిలిమ్స్ కూడా అర్హత సాధించలేకపోయా. ఈసారి పట్టుదల పెరిగింది. మరోసారి రాసేందుకు కోచింగ్ తీసుకున్నా. 2022లో సివిల్స్ మూడో అటెంప్ట్ చేశా. తాజాగా విడుదలైన ఫలితాల్లో 315వ ర్యాంకు వచ్చింది. ఈ ర్యాంకుకు జనరల్ కేటగిరీలో ఐఏఎస్‌కు ఎంపిక కానని తెలుసు. అందుకే మరోసారి ర్యాంకు మెరుగుగైన ర్యాంకు కోసం 28న జరిగే ప్రిలిమ్స్‌కు హాజరుకానున్నట్టు ఆశ్రిత పేర్కొంది. తండ్రి ప్రైవేట్ ఉద్యోగి, తల్లి గృహిణి. తల్లితండ్రుల ప్రోత్సాహం, పక్కా ప్రణాళిక, అధ్యాపకులు శిక్షణ తననీ స్థాయికి తీసుకొచ్చాయని తెలిపింది.

విసన్నపేట భూమిపై న్యాయ విచారణకు సిద్ధమా..?

- మంత్రి అమర్‌నాథ్ అక్కడ ఒక్క సెంటు స్థలం కూడా తీసుకోలేదు
- టీడీపీ నేతల ఆరోపణలు హాస్యాస్పదం
- రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్



మాట్లాడుతున్న రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్

అనకాపల్లి టౌన్: విసన్నపేటలో మంత్రి అమర్‌నాథ్ 609 ఎకరాలు ఆక్రమించుకున్నారని మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందు సత్యనారాయణ, జనసేన నేతలు ఆరోపించడం హాస్యాస్పందంగా ఉందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ అన్నారు. స్థానిక ఓ హోటల్‌లో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. అక్కడ మంత్రికి ఒక్క సెంటు భూమి కూడా లేదని చెప్పారు. ఈ విషయమై కొంతమంది ఆర్టీఐ యాక్ట్ ద్వారా సమాచారం కోరగా అధికారులు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చినట్టు తెలిపారు. ఈ భూములపై న్యాయ విచారణకు సిద్ధమా అని సవాల్ విసిరారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నుంచి దిగువ స్థాయి నాయకుల వరకు అందరూ పలు అక్రమాలకు పాల్పడడంతో ఆ పార్టీకి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో అనకాపల్లిలో అన్నివర్గాల ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో వ్యాపారాలు, వారివారి పనులు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. పీలా గోవిందు తన వ్యక్తిగత మొక్కును చెల్లించుకునేందుకు వ్యాపారుల నుంచి రూ.కోట్లాది రూపాయలు వసూలు చేసి, అమ్మవారికి బంగారు కిరీటం సమర్పించారని, మిగిలిన బంగారాన్ని సొంతం చేసుకున్నారని ఆరోపించారు. గతంలో జాతీయ రహదారి వద్ద జిరాయితీ భూమిని కొంతమంది రైతులు విక్రయిస్తుంటే పీలా గోవిందు అడ్డుకుని వారి వద్ద నుంచి రూ.లక్షలు అక్రమంగా వసూలు చేసిన విషయం ఎవరూ మరిచిపోలేదన్నారు. అనకాపల్లి సభలో చంద్రబాబు విసన్నపేట భూముల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. 2017లో ఆనందపురంలో భూమిని కబ్జా చేస్తే అప్పటి సీఎం చంద్రబాబునాయుడు పీలాపై కేసు పెట్టాలని చెప్పిన రోజు గుర్తులేదా అన్నారు. జిల్లాలో విసన్నపేట, దేవీపురం, మదుపాక, ఆనందపురం భూముల విషయంలో న్యాయ విచారణకు పీలా గోవింద సత్యనారాయణ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ సత్యనారాయణ, కశింకోట జెడ్పీటీసీ శ్రీధర్‌రాజు, కశింకోట సర్పంచ్ కలగ గున్నయ్యనాయుడు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, పార్టీ పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, పిసినికాడ సర్పంచ్ యల్లపు వెంకట రమేష్, వెంకుపాలెం ఎంపీటీసీ రాపేటి నాగేశ్వరరావు, కశింకోట పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆసరా పేరుతో సైబర్ మోసం

- సొమ్ము వేస్తాం అకౌంట్ నంబర్ చెప్పమని నేరగాళ్ల ఫోన్
- లింక్ క్లిక్ చేయమని చెప్పి ఖాతా నుంచి నగదు కాజేసిన వైనం

నర్సీపట్నం: ఆసరా పేరుతో సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధి బలిఘట్టంలో ముగ్గురు వ్యక్తుల బ్యాంక్ ఖాతాల నుంచి నగదు కాజేశారు. 'అమరావతి నుంచి కాల్ చేస్తున్నాం. మీ శ్రీమతికి ఆసరా పథకం డబ్బులు పడ్డాయా' అని సింగంపల్లి శ్రీరామ్‌కు బుధవారం ఫోన్ వచ్చింది. ఇంకా నగదు జమ కాలేదని శ్రీరామ్ బదులిచ్చాడు. ఖాతా నెంబరు చెప్పండి సరి చూస్తామనే సరికి శ్రీరామ్ నెంబరు చెప్పాడు. మీకు లింక్ పెట్టాం ఓపెన్ చేయండని సైబర్ నేరగాడు చెప్పడంతో లింక్ ఓపెన్ చేశాడు. వెంటనే రూ.12,500 కట్ అయింది. ఆ విషయం తెలిసేలోగానే మళ్లీ ఫోన్ చేసి.. మీ ఖాతా నెంబరు పని చేయటం లేదని వేరే ఖాతా నెంబర్ చెప్పండని అడిగారు. ఆయన తన స్నేహితుడు రామకృష్ణ ఖాతా నెంబర్ తీసుకుని సైబర్ నేరగాడికి చెప్పాడు. ఆయన ఖాతాకు డబ్బులు వేస్తున్నాం లింక్ ఓపెన్ చేయమన్నారు. లింక్ ఓపెన్ చేయడంతో రామకృష్ణ ఖాతా నుంచి రూ.17,500 కట్ అయ్యింది. ఈ ఖాతా నెంబరు కూడా పనిచేయటం లేదని శ్రీరామ్‌కు ఫోన్ చేయడంతో మరో స్నేహితుడు రమణ ఖాతా నెంబరు ఇచ్చాడు. అతని ఖాతా నుంచి కూడా రూ.2,500 కాజేశారు. డబ్బులు కట్ అయినట్టు మెసేజ్‌లు రావడంతో శ్రీరామ్, అతని స్నేహితులు లబోదిబోమంటున్నారు. ఇలాంటి మోసం జరగడం నెల రోజుల వ్యవధిలో ఇది మూడోసారి.



ఖరీఫ్ సాగుకు సర్వం సిద్ధం


- జిల్లాలో 77,405 హెక్టార్లలో సాగు లక్ష్యం
- అందుబాటులో 24,947 క్వింటాళ్ల విత్తనాలు

8లో

నకిలీ చలానాపై సమగ్ర విచారణ

- విజిలెన్స్ డీఎఫ్‌వో రవిశంకర్ శర్మ

గొలుగొండ: నకిలీ చలానా వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని విజిలెన్స్ డీఎఫ్‌వో రవిశంకర్ శర్మ తెలిపారు. స్థానిక కలప డిపోవద్ద ఆయన బుధవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఇటీవల కలప చలానాలో చోటుచేసుకున్న అవకతవకలపై సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. రంపచోడవరం నుంచి వ్యాన్‌లో తరలించిన కలపకు రూ.8వేల చలానా కట్టవలసి ఉండగా కేవలం రూ.700 మాత్రమే చెల్లించినట్టు గుర్తించామని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా రౌతులపూడి వద్ద అటవీశాఖ అధికారులు వ్యాన్‌ను తనిఖీ చేయడంతో ఈ విషయం బయటపడి వారు వాహనాన్ని సీజ్ చేశారన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న కాకరపాడు, అనకాపల్లి జిల్లా పరిధిలో ఉన్న ఎర్రవరం చెక్‌పోస్టుల వద్ద చలానాలు తనిఖీలు చేయకుండా వ్యాన్‌ను వదలడంపై సిబ్బందిని విచారించారు. సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఈ తప్పిదం జరిగిందని, పూర్తిస్థాయిలో విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. కలప అక్రమ రవాణా అరికట్టే చర్యల్లో భాగంగా చెక్‌పోస్టుల వద్ద నిఘా మరింత పెంచామని ఆయన పేర్కొన్నారు. నర్సీపట్నం డీఎఫ్‌వో రాజారావు, డివిజన్ పరిధిలోని అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



గొలుగొండ కలప డిపోలో సిబ్బందితో మాట్లాడుతున్న విజిలెన్స్ డీఎఫ్‌వో రవిశంకర్ శర్మ

బీజం పడిన దగ్గర నుంచే దర్యాప్తు

నర్సీపట్నం: కలప రవాణాకు వినియోగించిన నకిలీ చలానా వ్యవహారంపై అది బయటపడిన అడ్డతీగల, రాజవొమ్మంగి ప్రాంతంలో విచారణ చేశామని విజిలెన్స్ డీఎఫ్‌వో రవిశంకర్ శర్మ తెలిపారు. బుధవారం ఆయన సాక్షితో మాట్లాడుతూ.. నకిలీ చలానా వ్యవహారంలో సిబ్బంది హస్తం ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. రాజవొమ్మంగిలో తూనిక కలప విక్రయించిన వ్యక్తులకు, తునిలో బాషా అనే వ్యక్తికి లింక్ ఉందన్నారు. తూనిక కలపను రోజ్‌వుడ్‌లో మిక్స్ చేసి విక్రయిస్తున్నారన్న దానిపై లోతుగా విచారణ చేస్తున్నామన్నారు. బుధవారం రేంజర్ లక్ష్మీనర్సు, సెక్షన్ ఆఫీసర్ కె.వి.రమణతోపాటు గార్డు ఇందిరాదేవి, వాచర్ చిన్నారావు, యర్రవరం చెక్‌పోస్టు, కాకరపాడు సిబ్బందిని విచారించినట్లు ఆయన తెలిపారు. గురువారం తునిలో ఫారెస్టు సిబ్బందితోపాటు సామిల్లు ఓనర్‌ను విచారించనున్నట్లు తెలిపారు.

క్లుప్తంగా

రాష్ట్ర రచయితల సంఘం ఉపాధ్యక్షుడిగా మాధవి సనారా



తుమ్మపాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రచయితల సంఘం ఉపాధ్యక్షుడిగా అనకాపల్లికి చెందిన మాధవి సనారా (శిలపరశెట్టి సత్యనారాయణ) ఎంపికైనట్టు సాహితి మిత్రులు కన్వీనర్ (అనకాపల్లి) యిమ్మిడిశెట్టి చక్రపాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న గుంటూరులో జరిగిన కార్యవర్గ ఎన్నికలో మాధవి సనారాను ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేశారని చెప్పారు.

విద్యుదాఘాతంతో తాపీమేస్త్రీ మృతి



కన్నంనాయుడు మృతదేహం

చోడవరం రూరల్: భవన నిర్మాణ పనిలో ఉన్న తాపీమేస్త్రీ విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఎస్ఐ సూర్య నారాయణ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణ శివారు గోవిందమ్మ కాలనీలో ఉంటున్న నాగులాపల్లి కన్నంనాయుడు అలియాస్ చిన్న (45) తాపీమేస్త్రీగా పనిచేస్తున్నాడు బుధవారం పట్టణంలోని కోట వీధి ప్రాంతంలోని సీమసిరి ఈశ్వరరావు ఇంటిలో పనిచేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గోడ నిర్మాణానికి అల్యూమినియం గజం బద్దను వాడుతుండగా విద్యుత్ వైరుకు తగలడంతో విద్యుదాఘాతానికి గురై పట్టుతప్పి మొదటి అంతస్తునుంచి కిందపడిపోయాడు. అతడిని ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. విద్యుదాఘాతంతో తీవ్రంగా గాయపడడమే గాకుండా పైఅంతస్తునుంచి కింద పడడంతో ప్రాణాలు కోల్పోయాడు. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

నేడు ఎస్సీ కమిషన్ చైర్మన్ రాక

మహారాణిపేట : రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మరుమూడి విక్టర్ ప్రసాద్ గురువారం విశాఖ రానున్నారు. రోడ్డు మార్గం ద్వారా వస్తున్న ఆయన రాత్రి 7.30 గంటలకు హిందుస్థాన్ షిప్‌యార్డు చేరుకుని అక్కడ బస చేస్తారు. 26న స్థానికంగా జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం రాత్రి 9 గంటలకు రోడ్డు మార్గం ద్వారా మచిలీపట్నం బయలుదేరనున్నారు.

ఖరీఫ్ సాగుకు సర్వం సిద్ధం

ఖరీఫ్ సాగుకు జిల్లా రైతాంగం సిద్ధమవుతోంది. వర్షాలు ఇప్పటికే అడపాదడపా కురుస్తుండటంతో ఈ ఏడాది ఖరీఫ్ సకాలంలో ప్రారంభమయ్యే అవకాశాలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగ్గట్టుగా ముందస్తు ప్రణాళికను రూపొందించింది. విత్తనాలు, ఎరువుల పంపిణీకి సిద్ధం చేస్తోంది. వీటికోసం రైతులు ఇప్పటికే ఆర్బీకేల్లో నమోదు చేసుకుంటున్నారు.

- జిల్లాలో 77,405 హెక్టార్లలో సాగు లక్ష్యం
- అందుబాటులో 24,947 క్వింటాళ్ల విత్తనాలు
- 35,355 మెట్రిక్ టన్నుల ఎరువులకు ప్రణాళిక
- జిల్లాలో 450 ఆర్బీకేల్లో పంపిణీకి ఏర్పాట్లు

నాతవరం: జిల్లా అధికారులు ఖరీఫ్ సాగుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ ఏడాది జిల్లాలోని 24 మండలాల్లో 77,405 హెక్టార్లలో సాగు లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని ఆధారంగా వివిధ రకాల విత్తనాలు మొత్తం 24,947 క్వింటాళ్ల సబ్సిడీపై పంపిణీ చేయనున్నారు. వీటితోపాటు వివిధ రకాల ఎరువులు 35,355 మెట్రిక్ టన్నులు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. జూన్ నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వీటిని జిల్లాలోని 450 వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ముందస్తుగా అవగాహన సదస్సులు

క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా జిల్లా అధికారులు సిబ్బందికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన కియాస్కో యంత్రం ద్వారా రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటే, ఆర్బీకేల ద్వారా సకాలంలో అందిస్తారు. ఈ విషయంలో ఎలాంటి చేతివాటం చూపకుండా రైతులను మోసం చేసేందుకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఇప్పటికే వైఎస్సార్ వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా 156 రైతు మిత్ర గ్రూపులకు సబ్సిడీపై ట్రాక్టర్లు, దుక్కు చేసే యంత్రాలు, స్ప్రేయర్లు, తదితర రకాల యంత్ర సామగ్రిని అందించింది. ఆధునిక వ్యవసాయ విధానంలో భాగంగా నిరుద్యోగులకు డ్రోన్ పైలట్ ప్రత్యేక శిక్షణ ఇస్తోంది.

ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అందించే విత్తనాలు, ఎరువుల వివరాలు

జిల్లాలో ఖరీఫ్ సాగు లక్ష్యం	- 77,405 హెక్టార్లు
మొత్తం విత్తనాలు	- 24,947 క్వింటాళ్లు
వరి విత్తనాలు	- 23,245 క్వింటాళ్లు
పచ్చరొట్ట విత్తనాలు	- 1,573 క్వింటాళ్లు
వేరుశనగ విత్తనాలు	- 34 క్వింటాళ్లు
అపరాల విత్తనాలు	- 94 క్వింటాళ్లు
మొత్తం ఎరువులు	- 35,355 మెట్రిక్ టన్నులు
యూరియా	- 19,750 మెట్రిక్ టన్నులు
డీఏపీ	- 3,174 మెట్రిక్ టన్నులు
ఎంవోపీ	- 2,020 మెట్రిక్ టన్నులు
కాంప్లెక్సు ఎరువులు	- 6,661 మెట్రిక్ టన్నులు
ఎస్ఎస్‌పీ	- 2,841 మెట్రిక్ టన్నులు



జిల్లాలోనే నాతవరంలో అధికంగా వరి సాగు

జిల్లాలోని నాతవరం మండలంలో 8 వేల హెక్టార్లలో అధిక విస్తీర్ణంలో ఖరీఫ్ వరి సాగు చేయనున్నారు. ఇక్కడ తాండవ రిజర్వాయరు ఆయకట్టులో ఎక్కువ మంది రైతులు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది కూడా రిజర్వాయరులో పుష్కలంగా నీరు ఉండటంతో సాగుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

సర్వం సిద్ధం చేశాం

ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశాం. జిల్లాలో 450 ఆర్బీకేల ద్వారా అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సచివాలయ వ్యవసాయశాఖ సిబ్బందికి పలు సూచనలు చేశాం. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, ఎలాంటి అవకతవకలకు పాల్పడినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించాం.

– మోహన్‌రావు, వ్యవసాయ జేడీ, అనకాపల్లి

గాలివాన బీభత్సం



దేవరాపల్లిలో పంట పొలాల మధ్య నేలకొరిగిన 33 కేవీ లైన్ విద్యుత్ స్తంభం



కె.ఎం. పాలెంలో విరిగిపడిన విద్యుత్ స్తంభం

- పలు చోట్ల విరిగి పడిన విద్యుత్ స్తంభాలు
- సరఫరాకు తీవ్ర అంతరాయం

దేవరాపల్లి/చోడవరం: దేవరాపల్లి, చోడవరం మండలాల్లో బుధవారం గాలివాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం కురవడంతో దేవరాపల్లి మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పలు చోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడి విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యుత్‌శాఖ ఏఈ కె. శంకరరావు నేతృత్వంలో అధికారులు యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణకు పనులు చేపట్టారు. సాయంత్రం నుంచి దేవరాపల్లి మండలంలోని పలు గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. దేవరాపల్లిలో ఆరు విద్యుత్ స్తంభాలు, కాశాపురం, చంద్రయ్యపేట పరిధిలో ఆరు,... 33 కేవీ విద్యుత్ సరఫరా చేసే స్తంభాలు 4, తామరబ్బ, చిననందిపల్లి ఫీడర్ పరిధిలోని పలు గ్రామాలలో మొత్తం సుమారు 30 స్తంభాలు నేలకూలినట్టు విద్యుత్‌శాఖ సిబ్బంది ప్రాథమికంగా అంచనావేశారు.



బీఎన్ రోడ్డులో చోడవరం వద్ద నిలిచిన వర్షం నీరు

చోడవరం పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పలు రోడ్లపై వర్షం నీరు నిలిచిపోయింది. వెంకన్నపాలెం–చోడవరం మధ్యలో బీఎన్ రోడ్డుపై పలుచోట్ల వర్షం నీరు నిలిచిపోవడంతో వాహనచోదకులు ఇబ్బంది పడ్డారు. ఈదురుగాలులకు చోడవరం పట్టణంతోపాటు పలు గ్రామాల్లో విద్యుత్‌సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. చోడవరం పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు.

మాకవరపాలెం: మండలంలో ఉరుములు, మెరుపులు, పిడుగులతో సుమారు అరగంటపాటు వర్షం కురిసింది. ఈ వర్షం పంటలకు మేలు చేస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

దేవరాపల్లి మహిళా పోలీసుకు ఎస్పీ అభినందన



గొర్లె వరలక్ష్మికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న ఎస్పీ మురళీకృష్ణ

దేవరాపల్లి: విధినిర్వహణలో అంకిత భావంతో పని చేసిన దేవరాపల్లి మహిళా పోలీసు(గ్రామ మహిళా సంరక్షణ అధికారి) గొర్లె వరలక్ష్మిని ఎస్పీ కె.వి. మురళీ కృష్ణ అభినందించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రశంసాపత్రాన్ని అందజేశారు. దిశా యాప్ డౌన్‌లోడ్ చేయడం, మహిళలు, విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించడం, బాల్య వివాహాలు అరికట్టడంలో కృషి చేసిన ఆమెకు ఎస్పీ ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు.

వేరొకరికి భూమి ఆన్‌లైన్‌పై ఫిర్యాదు

మాడుగుల రూరల్: తల్లిదండ్రుల ద్వారా సంక్రమించిన భూమిని వేరేవారికి ఆన్‌లైన్ చేశారని వి.వి.అగ్రహారం గ్రామానికి చెందిన తలారి రామన్నదొర బుధవారం తెలిపారు. ఈ మేరకు కలెక్టర్, తహసీల్దార్లకు స్పందనలో ఫిర్యాదు చేసినట్టు ఆయన చెప్పారు. వి.వి.అగ్రహారంలో సర్వే నంబరు 6–13 లో 50 సెంట్లు భూమి నా తల్లి తలారి జగ్గమ్మ పేరు మీద ఉందని, ఆమె 2021 మార్చి 13న మృతి చెందారని చెప్పారు.

ఆ భూమిని తన పేరు మీద ఆన్‌లైన్ చేయమని నోటరీ, ఇతర పత్రాలను వీఆర్వో, డిప్యూటీ తహసీల్దారుకు గతంలో అందజేశానని చెప్పారు. అయితే అందులో 20 సెంట్ల భూమిని వేరొకరికి ఆన్‌లైన్ చేశారని, దీనిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఇటీవల స్పందనలో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

కారు,ఆటో ఢీ- ఆరుగురికి తీవ్రగాయాలు



ప్రమాద స్థలంలో క్షతగాత్రులు



తీవ్రంగా గాయపడిన కూండ్రపు అప్పలనాయుడు

నర్సీపట్నం: నర్సీపట్నం–తుని రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. టౌన్ ఎస్ఐ గోవిందరావు తెలిపిన వివరాలు..నర్సీపట్నం మున్సిపాలిటీ బయపురెడ్డిపాలెం చెరువు మలుపు వద్ద ఎదురెదురుగా వస్తున్న కారు, ఆటో ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఆటో నుజ్జు అయింది. ఆటోలో ప్రయాణిస్తున్న నర్సీపట్నం మండలం మెట్టపాలెంకు చెందిన కూండ్రపు అప్పలనాయుడు, నాతవరం మండలం బెన్నవరం కన్నంరెడ్డి లక్ష్మి, రోలుగుంట మండలం రాజన్నపేటకు చెందిన మొల్ల కృష్ణవేణి, వడ్డిపకు చెందిన ఆటో డ్రైవర్ ఎం .నానాజీ గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న కోటనందూరు మండలం, గంగవరానికి చెందిన చెంచుబాబు, గెడ్డం పార్వతి గాయాలకు గురయ్యారు. కారు డ్రైవర్ అశోక్‌కు ఏమి కాలేదు. క్షతగాత్రులను స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. అత్యవసర వైద్య సేవలు అందించి తీవ్రంగా గాయపడిన అప్పలనాయుడు, లక్ష్మిని విశాఖ కేజీహెచ్‌కు రిఫర్ చేశారు. మితిమీరిన వేగంతో కారును నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

ఈ శ్రమ్‌లో వివరాలు నమోదు చేసుకోండి

సీతంపేట(విశాఖ): అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రమ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ పి.వి జయకుమార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వ్యవసాయ కూలీలు, ఇళ్లల్లో, దుకాణాల్లో పనిచేసే వారు, తోపుడు బండి వ్యాపారులు, పాల వ్యాపారులు, చేతి వృత్తుల వారు, భవన నిర్మాణ కార్మికులు, ఈఎస్ఐ, పీఎఫ్ సభ్యత్వం లేని 16 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు ఈ శ్రమ్‌లో నమోదుకు అర్హులని తెలిపారు.

30 నుంచి ఇంటింటికీ బీజేపీ



విలేకరులతో మాట్లాడుతున్న మాలకొండయ్య

అనకాపల్లిటౌన్: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 30 నుంచి వచ్చేనెల 30వ తేదీ వరకూ ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య తెలిపారు. స్థానిక చదువులవారివీధిలోని జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాల మోదీ పాలనలో దేశానికి, రాష్ట్రానికి జరిగిన మేలు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఇంటింటికీ వెళ్లి వివరించనున్నట్టు చెప్పారు. పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఈనెల 26న చోడవరంలో నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. త్వరలో జిల్లా, అసెంబ్లీ స్థాయిలో సమావేశాలు నిర్వహించనున్నట్టు ఆయన చెప్పారు. రాష్ట్రంలో 71శాతం ప్రజలు మోదీపాలనపై ఆసక్తి చూపుతున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మూడు రోజుల క్రితం రాష్ట్రానికి రూ.10,500 కోట్లు నిధులు మంజూరు చేసిందని, రాష్ట్రాన్ని కేంద్రం అన్నివిధాల ఆదుకుంటోందని తెలిపారు. కార్మికుల కోసం కాకినాడు, గుంటూరు, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల్లో ఈఎస్ఐ ఆస్పత్రుల నిర్మాణానికి నిధులు విడుదల చేసినట్టు చెప్పారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ద్వారపరెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ అనకాపల్లి–అచ్యుతాపురం, అనకాపల్లి–వడ్డాది రహదారులు అభివృద్ధి చేయాలని ధర్నాలు చేస్తున్నట్టు తెలిపారు. శారదా నదిలో గ్రోయిన్లకు మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు పొన్నగంటి అప్పారావు, అగ్గాల హనుమంతరావు, చదరం నాగేశ్వరరావు, ఈర్లె శ్రీరాంమూర్తి, బొడ్డేడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గోడ కూలి వ్యక్తి మృతి

అచ్యుతాపురం(అనకాపల్లి): మండల కేంద్రంలో బుధవారం సామిల్లు వద్ద గోడ కూలడంతో ఓ వృద్ధుడు మృతి చెందాడు.అచ్యుతాపురానికి చెందిన ఎం. గోవింద్(57) ఈ ప్రమాదంలోమరణించాడు. ఈయనకు ఇద్దరు పిల్లలున్నారు. మృతునికి కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు ఆందోళన చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆస్పత్రిలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సాగర్‌కుమార్

నర్సీపట్నం: పురుగు మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం ఏరియా ఆస్పత్రిలో చోటు చేసుకుంది. ఆస్పత్రి సిబ్బంది అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. రావికమతం మండలం గంటికొర్లాం గ్రామానికి చెందిన సింగ్‌సాగర్ కుమార్(40) పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆయన భార్య కుమారి ఆశ కార్యకర్తగా పనిచేస్తోంది. విధి నిర్వహణలో భాగంగా కుమారి గ్రామంలో ఓ గర్భిణీని ప్రసవం కోసం ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చింది. భార్య వెంట సాగర్‌కుమార్ ఆస్పత్రికి వచ్చాడు. ప్రసూతి వార్డు వద్ద భార్యాభర్తలు గొడవ పడ్డారు. భార్య ముందే తన వెంట తెచ్చుకున్న పురుగుమందు తాగాడు. అపస్మారకస్థితికి చేరుకున్న సాగర్‌కుమార్‌కు వెంటనే అత్యవసర వైద్య సేవలు అందించడంతో తేరుకున్నాడు. టౌన్ ఎస్ఐ గోవిందరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE

■ పెందుర్తి ప్రశాంతి నగర్ 200గ॥ ఇండివిడ్యువల్ ఫ్లోర్ 1800Sft, E/F 33 అరోడ్, 3bhk అప్రూవ్ అమ్మకం. brt రోడ్ దగ్గరగా, ఇండివిడ్యువల్ ఇల్లు కలవు. 9131871713, 9494712018 [G-7043]

FUNCTION HALL LEASE

■ ఫంక్షన్ హాలు లీజు : విశాఖ మధురవాడలో మంచి రన్నింగ్ బిజినెస్‌తో నడుస్తున్న నాలుగు అంతస్తుల గల AC ఫంక్షన్ హాలు లీజుకు ఇవ్వబడును. వివరముల కొరకు. ఫోన్ : 99899 25097, 94918 35097 [V-1902]

Services

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్ 9310515624, 8800496710 [DA-36266]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10536]

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 8886 177 699 [B-1165658]

FOR SALE

■ క్రిమిసంహారక మందులు వాడకుండా, గోఆధారిత సేద్యం చేసి పండించిన ఆర్గానిక్ మామిడిపండ్ల కొరకు సంప్రదించండి. RTC ద్వారా బల్క్ లేదా రిటైల్‌గా పంపగలము. ఫోన్ : 91004 73472 [V-1905]

OLD AGE HOME

■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 794536]

Wanted

■ నూజివీడు పాలిటెక్నిక్ కాలేజీలో అడ్మిషన్లు చేయుటకు 26 జిల్లాల నుండి PROలు కావలెను. సంప్ర: సెల్: 92474 63850 [B-1193917]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-1152540]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 7989951063 [G-786358]

■ ప్రముఖ సంస్థనందు పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ - (స్త్రీలు / పురుషులు), టెలీకాలర్స్ - (స్త్రీలు) కావలెను. జీతం : 15 వేలు - 35 వేలు + ఇన్సెంటివ్స్. ✆ 80741 16812, 95731 64527 [V-11603]

■ వైజాగ్ CMR సెంట్రల్ MAX షాపింగ్‌మాల్‌లో హౌస్ కీపింగ్ ఉద్యోగం చేయుటకు బాయ్స్ కావలెను. జీతం : 11,000/- + EPF + ESI. నెలకు 4 సెలవులు. ✆ 93906 37752, 89858 82193 [V- 776773]

■ Wanted Teachers to teach Higher classes for English, Physics, Maths, PRAGATHI EM School, Duvvada, Sector-1. Ph : 98490 19234, 98665 16115 [V- 6138]

■ Wanted Lady Incharge / Lady Teachers for a Play School up to U.K.G. Send resume to Whatsapp number : 86884 97746 [V- 794556]

■ Wanted Computer Operators, Cashiers, Counsellors, Marketing incharges. Salary: 12,000/- to 25,000/- Qualification : Any Degree. Job Location: Vizag, Age: 25 to 45. Contact: 9248733302, 8008557071 [G-4273]

■ Job Vacancy: Age:18 to 30, 10th to Any Degree, Office Job 18000 to 25000/- work from home 15000 to 18000/- ✆ 7702553782 [T-774048]

■ WANTED STAFF : Primary (I-V) : English, Higher (VI-X): English, Social, Physics & P.T, Salary no bar for deserved, Candidates, Nath Vidyaniketan, Amalapuram. 9676424252. [C-784742]

■ ఫ్రాంచైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మా సంస్థను మీజిల్లాలోఅభివృద్ధి చేయగలిగేవారు కావలెను. Mega Group Man Power & Security. Conact: 70326 10569, 70931 25169. [NA-5620]

■ ప్రముఖ ms కంపెనీలో ఇంటి వద్దనే ఉంటూ పార్ట్ టైం/ఫుల్ టైం జాబ్ చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జెన్యూన్ జాబ్, అర్హత: 10th, 9032944420, 7386973420 [G-7078]

■ ప్రముఖ బ్యాంక్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జనరల్ షిఫ్ట్, 26 Days, Sal+PF, ESI+Incentives. ప్రదేశం: మధురవాడ, టౌన్ కొత్తరోడ్డు, పెదవాల్తేరు (నైట్). ✆ 89657 49622 [B-170]

■ లేపాక్షి హెల్త్‌కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్ : 9640400073 [HA-181]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నీచర్స్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను

అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం-I విశాఖపట్నం, డి. నెం. 9-29-15/7, పద్మావతి టవర్స్, సిరిపురం, విశాఖపట్నం. ఫోన్: 0891-2547922, 9491831984

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం-1, విశాఖపట్నం అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 26.06.2023 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 26.06.2023 ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు

ధరావత్తు సొమ్మును సమర్పించుటకు ఆఖరి తేది: 23.06.2023, సా॥ 5.00 గం.ల లోపు

కెనరా బ్యాంక్, పరవాడ బ్రాంచ్ (13586), విశాఖపట్నం, ఫోన్: 9440821029/9491831984

1 ఋణగ్రహీత(లు): శ్రీ బానవత్ వెంకటేశ్వర్లు, తండ్రి: బాలునాయక్, హామీదారు: శ్రీ కె. సీతారామయ్య, తండ్రి: సింహాచలం. బకాయి మొత్తం: తేది. 31.07.2022 నాటికి రూ. 22,46,109.97/- + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు. ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నవో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు: లంకెలపాలెం సబ్-రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, దీపురుపల్లి పంచాయితీ, మెట్టు సర్వే నెం. 280/2 నందు మొత్తం 684.40 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 26 చ॥గ॥లు లేదా 21.74 చ॥మీ॥ల స్థలం వాటాతో అందలి "అమృత ఆర్కేడ్", 2వ అంతస్తు నందు 835 చ॥అ॥లు (కామన్ ఏరియాలు, బాల్కనీలు కలుపుకొని) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ॥అ॥ల కారు పార్కింగ్ కలిగిన రెసిడెన్షియల్ యూనిట్ నెం.301. మొత్తం విస్తీర్ణానికి హద్దులు: తూర్పు: మాసవరపు ఈశ్వర రావు గారి మిగతా స్థలం, పడమర: ఇతరుల స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మాసవరపు దేముడమ్మ గారి మెట్ట భూమి. 2వ అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.301కు హద్దులు: తూర్పు: శూన్యాకాశం, పడమర: లిఫ్ట్ తరువాత ఫ్లాట్ నెం. 302, ఉత్తరం: శూన్యాకాశం, దక్షిణం: ఉమ్మడి వరండా.

రిజర్వు ధర: రూ. 9,54,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 95,400/-

కెనరా బ్యాంక్, మురళీనగర్ బ్రాంచ్ (2958), విశాఖపట్నం. ఫోన్: 8331015617 / 8639714603

2 ఋణగ్రహీత(లు): శ్రీ చంద్రశేఖర్ ముద్దాడ, తండ్రి: ఎమ్‌పిఎన్‌కె మూర్తి నాయుడు మరియు శ్రీమతి ముద్దాడ కవిత, భర్త: ఎమ్ చంద్రశేఖర్. బకాయి మొత్తం: తేది. 14.09.2022 నాటికి రూ. 25,20,548/- + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు. ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నవో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, గాజువాక రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లిమిట్స్, గాజువాక మండలం, విశాఖపట్నం, కడితి గ్రామం, సర్వే నెంలు. 247/1, 247/2, 248/4b, 248/5b, 248/6b, 248/7, 248/8 & 269/1, ప్లాట్ నెంలు. 20, 21, 22, 23, 24. 25, 38, 39, 40, 41, 42 & 43, సర్దార్ నెస్ట్ లే-అవుట్ ఉడా అప్రూవ్డ్ ఎల్.పి. నెం. 30/2007 తేది 08.06.2007, మొత్తం 2182.14 చ॥మీ॥ లేదా 2609.83 చ॥గ॥ స్థలంలో 52 చ॥గ॥ లేదా 43.52 చ॥మీ॥ అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటాతో జీవిఎమ్‌సి అప్రూవ్డ్ ప్లాన్‌తో సర్దార్ నెస్ట్ సిగ్నేచర్, అపార్ట్‌మెంట్ బ్లాక్, గ్రౌండ్‌ఫ్లోర్‌లోని కార్పెట్ ఏరియా 893 చ॥అ॥, ప్లింత్ ఏరియా 1061 చ॥అ॥, సూపర్ ఏరియా 1350 చ॥అ॥ (అన్ని ఉమ్మడి ఏరియాలు కలుపుకొని సూపర్ ఏరియా) మరియు కారు పార్కింగ్ 100 చ॥అ॥ కలిగిన ఫ్లాట్ నెం. 106 (ఫ్లాట్ నెం.6గా సూచించబడుచున్నది). గ్రౌండ్‌ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.106కు హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా మరియు తరువాత ఫ్లాట్ నెం. 105, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం, మెట్లు మరియు తరువాత ఫ్లాట్ నెం. 107.

రిజర్వు ధర: రూ. 40,10,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 4,01,000/-

కెనరా బ్యాంక్, కూర్మన్నపాలెం బ్రాంచ్ (2991), విశాఖపట్నం, ఫోన్: 8331015620 / 9491831984

3 ఋణగ్రహీత(లు): శ్రీ అడిగర్ల వెంకటేశ్వర రావు, తండ్రి: లేటు పల్లారావు, శ్రీమతి పాల మహాలక్ష్మి, భర్త: పాల నరసింగ రావు మరియు శ్రీ కంచుమూర్తి మోహన రావు, తండ్రి: కె అప్పారావు. బకాయి మొత్తం: తేది. 31.07.2022 నాటికి రూ. 25,78,069.29/- + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు. ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నవో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పెదగంట్యాడ ఎస్.ఆర్.ఒ., వడ్లపూడి గ్రామం, విశ్వేశ్వరయ్య నగర్, ఆటోనగర్, డి-బ్లాక్ ఎక్స్‌టెన్షన్, బ్లాక్ నెం.7, సర్వే నెం. 92/పి, ప్లాట్ నెం. ఎమ్ఐజి-1, పాత అసెస్‌మెంట్ నెం. 43017, క్రొత్త అసెస్‌మెంట్ నెం. 1088036721, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం. 3673, డి.నెం. 6-81-62 నందు మొత్తం 528.613 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు స్థలం 66 చ॥గ॥ల వాటాతో అందలి గ్రౌండ్ ఫ్లోర్ నందు 642 చ॥అ॥ల విస్తీర్ణం కలిగిన ఫ్లాట్ నెం. జి-7బి యావత్తు ఆస్తి. ఆస్తికి హద్దులు: ఉత్తరం: 12 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: బ్లాక్ నెం.9, తూర్పు: బ్లాక్ నెం.8, పడమర: 7 మీ॥ల వెడల్పు రోడ్డు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. జి-7బి హద్దులు: ఉత్తరం: 12 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: సెల్లార్, తూర్పు: ఉమ్మడి గోడ, పడమర: జి-7ఎ ఉమ్మడి గోడ

రిజర్వు ధర: రూ. 19,10,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 1,91,000/-

4 ఋణగ్రహీత(లు): శ్రీమతి మునపర్తి ఉషా, భర్త: లేటు ఎమ్ ఈశ్వరరావు మరియు శ్రీ గొడగాల భాస్కరరావు, తండ్రి: గొడగాల రామదాసు. బకాయి మొత్తం: తేది. 31.07.2022 నాటికి రూ. 22,83,943.65/- + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు. ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నవో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోపాలపట్నం ఎస్.ఆర్.ఒ. పరిధి, గోపాలపట్నం గ్రామం, హరిజనకాలనీ, అసెస్‌మెంట్ నెం. 121223, డి.నెం. 3-60, సర్వే నెం. 44 నందు 128 చ॥గ॥లు లేదా 107.025 చ॥మీ॥ల స్థలంలోని ప్రతి అంతస్తుకి 720 చ॥అ॥లు విస్తీర్ణంతో గ్రౌండ్ + 1వ అంతస్తు + 2వ అంతస్తు కలిగిన రెసిడెన్షియల్ ఇల్లు యావత్తు. హద్దులు: ఉత్తరం: సి. నరశింగరావు యొక్క ఇల్లు, దక్షిణం: 15 అ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు: ఎమ్ శ్రీనివాసరావు మరియు వై లక్ష్మి ప్రసన్న యొక్క ఇల్లు, పడమర: ఎస్.ఈశ్వరరావు, ఎస్. నాగేశ్వరి మరియు కె. శంకరరావు గార్ల ఇల్లు.

రిజర్వు ధర: రూ. 43,20,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 4,32,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచి మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం నందు ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఇ-వేలం విధానం కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెసర్స్ కెన్‌బ్యాంక్ కంప్యూటర్ సర్వీసెస్ లిమిటెడ్, సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: +91 080 2346 9661, 9444805621, 8553643144. వెబ్ పోర్టల్: "https://indianbankseauction.com"

తేది: 20.05.2023, ప్రదేశం: ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

క్లుప్తంగా

కారుమబ్బులతో చల్లబడిన వాతావరణం


కశింకోటలో కమ్ముకున్న మబ్బులు

కశింకోట: మండల ప్రజలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సూర్య తాపంతో ఉక్కిరి బిక్కిరి అవ్వగా, సాయంత్రం ఆకాశంలో మబ్బులు కమ్ముకుని వాతావరణం చల్లబడడంతో ఉపశమనం చెందారు. మండలంలో ఉదయం 11 గంటల ప్రాంతం నుంచి మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతం వరకు వేసవి తాపంతో ప్రజలు విలవిలలాడారు. ఎండ వేడిమికి కశింకోటలోని ప్రధాన పంచాయతీ రహదారితో పాటు వీధులు జన సంచారం లేక నిర్మానుష్యమయ్యాయి. సాయంత్రం మేఘం వేసి వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

జోరుగా రోడ్డు మరమ్మతు పనులు

తుమ్మపాల : జీవీఎంసీ 83వ వార్డు మళ్ల వీధిలో జరుగుతున్న తారురోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి, వైఎస్సార్‌సీపీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్ బుధవారం పరిశీలించారు. ఈ రోడ్డు మరమ్మతు చేయాలని మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను కోరగా రూ.20 లక్షలు మంజూరు చేశారని వారు తెలిపారు. రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దొడ్డి హెమంత్, బలరాం, కారుకొండి కన్నబాబు, మేడిశెట్టి గణేష్, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

రాయితీపై ఎరువుల పంపిణీ

మునగపాక : ఆర్‌బీకే సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిమ్మరాజుపేట సర్పంచ్ భీమిశెట్టి మంగలక్ష్మి కోరారు. తిమ్మరాజుపేట ఆర్‌బీకేలో రైతులకు రాయితీపై ఎరువులను ఆమె బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు సీజన్‌లో అవసరమయ్యే ఎరువులు, విత్తనాలు అందజేస్తున్నారన్నారు. రైతు పక్షపాతిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందన్నారు. ఆర్‌బీకే ద్వారా రైతులకు సకాలంలో మెరుగైన సేవలందుతున్నాయన్నారు. ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, వీఏఏ తులసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు బుధవారం 147 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	4,600	5,030
రెండో రకం	3,900	4,410
మూడోరకం	3,840	4,020

అనకాపల్లి సినిమాలు

కస్టడీ	: రాజా
రామబాణం	: సత్యనారాయణ-1
అన్నీ మంచి శకునములే	: సత్యనారాయణస్క్రీన్-2
ది కేరళ స్టోరీ	: షిర్డీసాయి
విరూపాక్ష	: పర్లిసాయి
ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్10	: వెంకటేశ్వర
ఉగ్రం	: శ్రీసత్య
బిచ్చగాడు-2	: రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్ : జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 60 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-5 యూనిట్లు, ఏ నెగిటివ్-1యూనిట్, బీ పాజిటివ్-12 యూనిట్లు, ఓ పాజిటివ్-40 యూనిట్లు, ఏబీ పాజిటివ్-2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయ బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య(9848418400)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్ : ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా బుధవారం 394 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 316 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(9441108144)ని సంప్రదించవచ్చు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601

రోగుల చెంతకే వైద్యం


రోగులకు ఉచిత పంపిణీకి ఉంచిన మందులు

- విస్తృత సేవలందిస్తున్న 'ఫ్యామిలీ డాక్టర్'
- మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణులు

కశింకోట : ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో మారుమూల గ్రామాల ప్రజలకు విస్తృతంగా వైద్య సేవలందుతున్నాయి. ఆస్పత్రులకు వెళ్లలేక ఇంటికే పరిమితమైన రోగులు సైతం ఉచిత సేవలు పొందుతున్నారు. దీర్ఘకాలికమైన మధుమేహం, బీపీ వంటి రోగాలకు మందులు ఉచితంగా అందిస్తున్నారు. కశింకోట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఇప్పటికే 200 వరకు శిబిరాలు నిర్వహించారు. గత నెల నుంచి కార్యక్రమం విస్తృతపరిచారు. నెలకు రెండు శిబిరాలను నిర్వహిస్తూ మరింత చేరువగా వైద్య,ఆరోగ్య సేవలందిస్తుండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉచిత వైద్య సేవలందించడానికి ఫ్యామిలి డాక్టర్ కాన్సెప్ట్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా గత ఏడాది అక్టోబర్ నెలలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అదే రోజు మండలంలోని జెట్టపురెడ్డితునిలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ ఏడాది మార్చి నెల వరకు ఒక్కో సచివాలయ పరిధిలో నెలకు ఒకసారి, ఏప్రిల్ నుంచి నెలకు రెండు దఫాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు విడతల వారీగా సేవలందిస్తున్నారు. కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కశింకోట, అనకాపల్లి మండలాలకు చెందిన 13 సచివాలయాలున్నాయి. కశింకోటలో 3, బయ్యవరం, తేగాడ, కొత్తపల్లి, వెదురుపర్తి సచివాలయాలు, అనకాపల్లి మండలం కొత్తూరు, సత్యనారాయణపురంలో రెండేసి, సంపతిపురం, పిసినికాడలో ఒక్కొక్కటి వంతున సచివాలయాలున్నాయి. తాళ్లపాలెం పీహెచ్‌సీ పరిధిలో జమాదులపాలెం, ఉగ్గినపాలెం, జెట్టపురెడ్డితుని, ఎఎస్ పేట, చింతలపాలెం, నూతలగుంటపాలెం, అచ్చెర్ల, జి. భీమవరం, ఈ.చౌడువాడ, తీడ సచివాలయాలున్నాయి. వీటిలో 104 వాహనంతో వెళ్లి రోజుకో సచివాలయంలో శిబిరాలు నిర్వహించి రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తున్నారు. దీర్ఘకాలికమైన మధుమేహం, బీపీ వంటి వ్యాధులకు నిత్యం వాడాల్సిన మందులను నెలకు సరిపడా ఒకేసారి మందులను అందజేస్తున్నారు. వారికి శిబిరాలు నిర్వహించేటప్పుడు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆధార్ ఆధారంగా వారి డేటాను నమోదు చేసి అవసరమైన మోతాదులో మందులు పంపిణీ చేస్తున్నారు. గర్భిణులకు 104 వాహనంలో పరీక్షలు చేస్తున్నారు. జ్వరం, ఆయాసం, దగ్గు, తదితర వ్యాధులతో బాధపడుతూ శిబిరానికి వచ్చే వారికి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నారు.


పేరంటాలపాలెంలో మంచం మీద ఏడేళ్లుగా ఉన్న మందపాక గోవింద్ ఇంటికి వెళ్లి సేవలందిస్తున్న కశింకోట పీహెచ్‌సీ వైద్యాధికారి యశోద


104 వాహనంలో గర్భిణికి పరీక్షలు

మంచం పట్టిన రోగులకు ఇళ్ల వద్దే సేవలు

గతంలో మంచం పట్టిన రోగులు ఉంటే వారు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వచ్చేంది. ఇది వ్యయం, అధిక శ్రమతో కూడుకున్న పనిగా పరిణమించేంది. అయితే ఇప్పుడు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం వల్ల చాలా మంది రోగులు ఆ ఇబ్బంది తప్పింది. ఆయా గ్రామాల్లో శిబిరాలను నిర్వహించిన రోజు వైద్యులే సిబ్బందితో మంచం పట్టి, ఇళ్ల కదలలేని వారి ఇంటికి వెళ్లి రోగిని పరీక్షించి మందులు అందజేస్తున్నారు. డయాలసిస్ రోగులు, పక్షవాతం, మోకాళ్ల నొప్పులు, ఇతర సమస్యలతో మంచాన పట్టిన రోగులకు సేవలందిస్తున్నారు. దీంతో రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఏడేళ్లుగా మంచం మీదే...

పేరంటాలపాలెం గ్రామంలో సుమారు ఏడేళ్ల క్రితం చెట్టు నుంచి పడిపోయి మంచం మీదే మండపాక గోవింద్ నిస్సహాయంగా ఉన్నారు. వైద్యం చేయించుకోవడానికి కూడా కదల్లేని పరిస్థితి. నడుం కింద భాగం పని చేయదు. మూడేళ్ల క్రితం వరకు పింఛన్ కూడా లేదు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత పింఛన్ వస్తోంది. అది తప్ప ఆధారం లేదు. భార్య వరలక్ష్మి ప్రైవేటు పరిశ్రమలో చిరు ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని భారాన్ని మోస్తోంది. వైద్యానికి తగిన ఆర్థిక ఆధారం లేదు. దీంతో సరైన వైద్యం లేక మంచం మీదే ఇతర వ్యాధులకు కూడా గురై కాలం వెళ్లదీస్తున్న దుస్థితి. ఇటువంటి వారికి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం వల్ల ఇంటికెళ్లి వైద్యులు పరీక్షించి అందుబాటులో ఉన్న సేవలందిస్తున్నారు.

నెలకు రెండు సార్లు జరిగే శిబిరం సందర్భంగా పరీక్షిస్తున్నారు. తాజాగా బుధవారం వైద్యాధికారి యశోద సందర్శించి పరీక్షించి వైద్య సేవలందించారు.

నెలకు సరిపడా మందులిచ్చారు



నిత్యం వాడాల్సిన బీపీ, సుగర్ వ్యాధుల మందులను గతంలో కొనుగోలు చేయాల్సి వచ్చేది. ఇది భారంగా పరిణమించేది. దూరంగా అనకాపల్లి వంటి ప్రాంతాలకు వెళ్లి వీటిని కొనుగోలు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం వల్ల నెలకు సరిపడిన మందులు ఉచితంగా అందిస్తున్నారు. ఇప్పుడు ఖర్చు, వ్యయం తప్పింది. ఆనందంగా ఉంది. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు

– మజ్జి వరహాలమ్మ, జోగారావుపేట

ఎంతో ఉపయోగం



ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం వల్ల గ్రామాలకు చేరువగా వైద్య సేవలందుతున్నాయి. అనకాపల్లి వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవలసి రావడం, మధుమేహానికి మందులు కొనుగోలు చేయడం వల్ల వ్యయ ప్రయాసలకు గురి కావలసి వచ్చేది. ఇప్పుడు ఆ బాధ తప్పినందుకు ఎంతో సంతోషంగా ఉంది.

–కాశంశెట్టి రాములమ్మ, పేరంటాలపాలెం

వందకు పైగా వైద్య శిబిరాలు

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ఒక్కో సచివాలయానికి మొదట్లో నెలకు ఒకసారి, గత ఏప్రిల్ నెల నుంచి రెండుసార్లు వంతున గ్రామాలకు వెళ్లి వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నాం. ఇప్పటికే వందకు పైగా శిబిరాలు నిర్వహించాం. శిబిరానికి వంద మందికి పైగా రోగులు వస్తున్నారు. బీపీ, సుగర్, తదితర దీర్ఘ కాలిక రోగులకు నెలకు సరిపడా మందులు అందిస్తున్నాం. ఆస్పత్రులు, వైద్య శిబిరాలకు రాలేని రోగుల ఇళ్లకు వెళ్లి పరీక్షించి మందులు అందిస్తున్నాం.

–డాక్టర్ యశోద, వైద్యాధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,కశింకోట.

పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దే


జగనన్న ఇళ్ల లబ్ధిదారులతో కార్పొరేటర్ కొణతాల నీలిమ

అనకాపల్లిటౌన్: రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని 80వవార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ అన్నారు. మండలంలో కోడూరు గ్రామంలో బుధవారం జగనన్న లేఅవుట్ జియోట్యాగింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం ప్రభుత్వం ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఇటీవల ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు మాటలు ఇళ్ల లబ్ధిదారులను కలచి వేశాయన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డికి రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కల్యాణ్‌లు జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని పొత్తులు పెట్టుకున్నా, ఎన్ని కుయుక్తులు పన్నినా తిరిగి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి కొణతాల భాస్కరరావు, పార్టీ నేతలు సన్యాసినాయుడు, కర్రి మోదునాయుడు, అప్పలనాయుడు, పాలమరశెట్టి నాగు, పెంటకోట సాగర్, పెంటకోట తేజ, కోన శివకృష్ణ, హౌసింగ్ ఏఈ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నొప్పి మాత్రల దుష్ప్రభావాలపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న ఎంపీపీ గొర్లి సూరిబాబు

అనకాపల్లిటౌన్ : నొప్పిమాత్రలు (పెయిన్‌కిల్లర్)...వాటి దుష్ప్రభావాలను గ్రామస్తులకు వివరించాలని ఎంపీపీ గొర్లి సూరిబాబు అన్నారు. తగరంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయన ఏఎన్‌ఎంలతో సమావేశమయ్యారు. ఇటీవల కాలంలో పెయిన్‌కిల్లర్ మాత్రల వాడకం బాగా పెరిగిపోయిందన్నారు. ఈ మాత్రల వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామస్తుల్లో చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఏఎన్‌ఎంలు విస్తృతంగా పర్యటించి బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటున్న తీరును పరిశీలించాలన్నారు. బాలింతతోపాటు శిశువు పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. శిశువుకు సరైన సమయంలో టీకా వేయించింది లేనిదీ వివరాలు నమోదు చేయాలన్నారు. రానున్న వర్షాకాలంలో గ్రామస్తులకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.

కార్యక్రమంలో ఎంపీడీవో కె.ధర్మారావు, వైద్యులు రమేష్‌నాయుడు, పావని, సర్పంచ్ యాదగిరి అప్పారావు పాల్గొన్నారు.


అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యం


గ్రామ వలంటీర్లకు మంత్రి అభినందన


చెరకాం గ్రామంలో అంతర్గత సిమెంట్ రోడ్లను ప్రారంభిస్తున్న మంత్రి అమర్‌నాథ్

కశింకోట : రాష్ట్రాన్ని అభివృద్ధిలోను, సంక్షేమంలోను సమపాళ్లలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు మరింత సహకారం అందించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కోరారు. మండలంలోని చెరకాం గ్రామంలో బుధవారం రాత్రి ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రూ.25 లక్షలతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లు, పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గంలో అనేక దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తున్న గ్రామ వలంటీర్లు మరింత సేవా భావంతో మెలగాలని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల చెంతకు చేర్చి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ సందర్భంగా సేవా వజ్ర, సేవా రత్న పురస్కారాలు పొందిన గ్రామ వలంటీర్లు, సేవా మిత్రలను మంత్రి ఘనంగా సత్కరించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీధర్‌రాజు, సర్పంచ్ వెన్నెల దేముళ్లు, నరసింగబిల్లి పీఏసీఎస్ చైర్ పర్సన్ నాయుడుబాబు, అధికారులు, సచివాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

సకాలంలో విధులకు హాజరవ్వాలి


సర్వసిద్ధి పీహెచ్‌సీ నూతన భవనం పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో హేమంత్

ఎస్.రాయవరం : పీహెచ్‌సీ సిబ్బంది సకాలంలో విధులకు హాజరై పనులు సక్రమంగా నిర్వహించాలని అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎ.హేమంత అన్నారు. నిర్మాణం పూర్తయిన పీహెచ్‌సీ నూతన భవనాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు రూ.కోటి 20 లక్షలతో నిర్మాణం చేసిన ఈ భవనం ఆధునిక హంగులు కలిగి ఉందని చెప్పారు. వారం, 10 రోజుల్లో భవనం ప్రారంభిస్తామన్నారు. తుది మెరుగులు ఏమైనా ఉంటే పనులు పూర్తి చేయించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి శక్తి ప్రియకు ఆదేశించారు. అనంతరం పీహెచ్‌సీ సిబ్బందితో సమావేశమయ్యారు. ఫ్యామిలీ క్లినిక్‌తో నెలలో ఒకటి రెండు రోజులు వైద్యాధికారితో పాటు సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉంటున్నారని, దీనివల్ల ఇంటి వద్దకే రోగులకు వైద్యం అందుతుందన్నారు. అలాగే 104 వైద్య సేవలు కూడా పెంచారని, ఆ సేవలను కూడా రోగులు వినియోగించుకునేలా చూడాలన్నారు.

క్రీడా శిబిరాల్లో నిల్వ గుడ్ల పంపిణీపై ఫిర్యాదు


సూపరింటెండెంట్ సురేష్‌కు వినతిపత్రం అందిస్తున్న ఐక్యవేదిక సభ్యులు

తుమ్మపాల : పట్టణంలో జీవీఎంసీ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి క్రీడా శిబిరాల్లో చిన్నారులకు నిల్వ గుడ్లను పంపిణీ చేయడం అన్యాయమంటూ ప్రజాసంఘాల ఐక్యవేదిక సభ్యులు జీవీఎంసీ సమాచార శాఖ సూపరింటెండెంట్ సురేష్‌కు వినతిపత్రం అందించారు. చిన్నారులకు బలమైన ఆహారం గుడ్లు పేరుతో నిల్వ గుడ్లను పంపిణీ చేసి చిన్నారులను అనారోగ్యం పాలు చేస్తున్నారని తెలిపారు. జీవీఎంసీ అధికారుల దృష్టి సారించి పోషక విలువలు కలిగిన నాణ్యమైన గుడ్లను పంపిణీ చేయాలని వారు కోరారు. ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ చిన్నియాదవ్, ఆళ్ల ప్రవీణ్‌కుమార్, బండి అప్పారావు,ఆదారి బుచ్చిరాము, బొబ్బిలి గోవిందరావు పాల్గొన్నారు.

గంగాదేవిపేటలో నేడు మరిడిమాంబ అమ్మవారి పండగ

మునగపాక : గంగాదేవిపేటలో గురువారం మరిడిమాంబ అమ్మవారి పండగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుంచి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే రోజు రాత్రి గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

కొత్తమ్మతల్లి జాతరకు ఏర్పాట్లు

ఎస్.రాయవరం : మండలంలో వెంకటాపురం గ్రామంలో కొత్తమ్మతల్లి జాతర నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ భారీ ఏర్పాట్లు చేశారు.గ్రామ ఇలవేల్పుగా పిలువబడే ఈ అమ్మవారి జాతరను ఆచార సంప్రదాయాలతో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ మేరకు అమ్మవారి జాతర గురువారం వేకువ జాము నుంచి నిర్వహించడం ఆనవాయితీ. ఈ మేరకు గ్రామంలో భారీ విద్యుత్ సెట్టింగ్‌లు ఏర్పాటు చేశారు.

క్షయ వ్యాధి నివారణకు అవగాహన అవసరం

ఎస్.రాయవరం : క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగించుకోవాలని సర్వసిద్ధి పీహెచ్‌సీ వైద్యాధికారి శక్తిప్రియ అన్నారు. యాంటీ టీబీ డే పురస్కరించుకుని, పీహెచ్‌సీ పరిధిలో ఉన్న సచివాలయాల్లో బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. క్షయ వ్యాధి సోకిన వారు, రెండు వారాలకు మించి దగ్గు తగ్గకపోవడం, క్రమేణ బరువు తగ్గిపోవడం, తరచూ జ్వరం రావడం వంటి లక్షణాలు ఉన్న వారు పీహెచ్‌సీ వైద్యులను సంప్రదించాలన్నారు.

నేటి నుంచి కేజేపురంలో వెంకన్న కల్యాణోత్సవాలు


కె.జె.పురం కల్యాణ వేంకటేశ్వర స్వామి

మాడుగుల రూరల్: మండలంలోని కె.జె.పురం జంక్షన్‌లో గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో 13వ వార్షిక కల్యాణోత్సవాలు గురువారం నుంచి నిర్వహించనున్నట్టు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, ఆలయ కమిటీ చైర్మన్ రాపేట రామకొండలరావు, ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం పెళ్లిరాట కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. 30న పుట్టమన్ను తేవడం, నిజరూపదర్శనం, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 31న ఎదురుసన్నాహం అనంతరం వేంకటేశ్వర స్వామి తిరుకల్యాణం, మధ్యాహ్నం ఆలయం వద్ద అన్న సమారాధన నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా వచ్చే నెల 4వ తేదీ ఉదయం వసంతోత్సవం, రాత్రి 7 గంటలకు ఊంజల్‌సేవ, పవళింపు సేవలతో ఉత్సవాలు ముగిస్తాయని వారు పేర్కొన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

రూ.50 లక్షలతో కాలువలు, రహదారి పనులు


ఇన్‌కమ్‌టాక్స్ వీధిలో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ మందపాటి సునీత

అనకాపల్లిటౌన్ : భావితరాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని రహదారులు, కాలువలు నిర్మాణ పనులు చేపట్టాలని 82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత అన్నారు. స్థానిక గాంధీనగరం ఇన్‌కమ్‌టాక్స్ వీధిలో రూ.50 లక్షల జీవీఎంసీ నిధులతో చేపడుతున్న రహదారులు, కాలువల పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశల వారీగా వార్డులో సమస్యలను తెలుసుకుని సమస్య పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్టు తెలిపారు. కాలువలు, రహదారి అభివృద్ధి పనులు చేపడుతున్న సమయంలో ఆయా ప్రాంతాల ప్రజలు కాంట్రాక్టర్, జీవీఎంసీ అధికారులకు సహకరించాలని ఆమె కోరారు. లయన్స్ క్లబ్‌వీధిలో గాంధీ పార్కులో వ్యర్థ పదార్థాలను తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంజయ్యకాలనీలో ఏర్పాటు చేసిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్సీ పి.వెంకటరమణ, జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగం ఏఈ సుమిత్ర, విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, పార్టీ నాయకులు ఆళ్ల నాగేశ్వరరావు, కడిమిశెట్టి సతీష్, ఆకుల సంతోష్, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో పశుపోషణకు జాగ్రత్తలు అవసరం


సమావేశంలో మాట్లాడుతున్న కశింకోట పశువైద్యాధికారి ఆల్ఫోన్స్ జార్జ్

కశింకోట : వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా పశువులను సంరక్షించుకోవడం పట్ల పాడి రైతులు శ్రద్ధ వహించాలని కశింకోట పశు వైద్యాధికారి ఆల్ఫోన్స్ జార్జ్ కోరారు. మండలంలోని బయ్యవరంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పాడి పశువులను వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటలలోపు, సాయంత్రం 4 గంటల తర్వాత నేలపై భూమిలో ఉండే పచ్చి గడ్డి మేపుకోవాలన్నారు. పచ్చగడ్డిని, తాగడానికి మంచినీటిని అందుబాటులో ఉంచాలన్నారు. పశువులను నీడ పట్టున ఉంచి, వాటికి వడదెబ్బ తగలకుండా షెడ్ల చుట్టూ గోనెలు కట్టి నీటితో తడపాలన్నారు. ప్రభుత్వం పశు బీమా పథకం ద్వారా పరిహారాన్ని అందజేస్తుందన్నారు. సంకర జాతి ఆవు, గేదె, ఎద్దు, దేశవాళి ఆవు, గేదె, ఎద్దులలో ఏదో ఒకటి మృతి చెందితే రూ.30 వేలు, నాటు ఆవు, గేదె, ఎద్దు గాని మృతి చెందితే రూ.15 వేలు, గొర్రె, మేక, పంది మృతి చెందితే రూ.6 వేలు వంతున పథకం ద్వారా పరిహారం అందిస్తారన్నారు. పాడి రైతులు సమీపంలోని రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

తాళ్లపాలెంలో కల్యాణ మండపం పునర్నిర్మాణం

కశింకోట: మండలంలోని తాళ్లపాలెంలో కల్యాణ మండపం పునర్నిర్మాణ పనులను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పూజ చేసి బుధవారం సాయంత్రం ప్రారంభించారు. అసంపూర్తిగా ఉన్న కల్యాణ మండపాన్ని రూ.46 లక్షలు వెచ్చించి అన్ని సదుపాయాలతో అందుబాటులో తేవడానికి మంత్రి అభ్యర్థన మేరకు అరబిందో పరిశ్రమ యాజమాన్యం ముందుకు వచ్చింది. దీంతో పనులు చేపట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీధర్‌రాజు, ఉగ్గినపాలెం సర్పంచ్ గున్నయ్యనాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు లగిశెట్టి భవాని, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి గణేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యోగా శిక్షణ

మునగపాక : యోగాతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శివకోటి దుర్గాప్రసాద్ అన్నారు. యోగా ద్వారా ఆరోగ్యం బాగుంటుందన్నారు. వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల్లో భాగంగా మునగపాక శాఖా గ్రంథాలయంలో బుధవారం విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. ప్రతి రోజూ ఉదయం కొంతసేపు నడవడం అలవాటు చేసుకోవాలన్నారు. అలాగే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాఖా గ్రంథాలయాధికారి ఎల్.వి.రమణ పాల్గొన్నారు.

మెరక గ్రామాల్లో విద్యుత్ సమస్య పరిష్కరించాలి

నక్కపల్లి : మెరక గ్రామాల్లో దీర్ఘకాలికంగా ఉన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఎమ్మెల్యే గొల్ల బాబూరావును కోరారు. వైస్ ఎంపీపీ వీసం నానాజీ ఆధ్వర్యంలో వారంతా గొడిచర్లలో ఎమ్మెల్యేను కలిసారు. తరుచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో 12 మెరక గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. మెరక గ్రామాలకు వెళ్లే మధ్యలో రైల్వే ట్రాక్ ఉండడం వల్ల కొత్త విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడానికి సాంకేతిక ఇబ్బందులు నెలకొన్నాయన్నారు. రైల్వే అధికారులతో మాట్లాడి అనుమతులు ఇప్పించి తద్వారా కొత్త లైన్లు ఏర్పాటు చేసి ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తే ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందన్నారు. దీనిపై రైల్వే, ట్రాన్స్‌కో ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనకాపల్లి :
9010973030, 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com